

# 2027 ప్రాజెక్ట్ గ్రాంట్ మార్గదర్శకాలు

## గురించి

Bellevue, Washington లోని నివాసితులు మరియు సందర్శకులకు సేవలందించే కళలు, సాంస్కృతికం మరియు వారసత్వ ప్రాజెక్టులకు నిధులు అందించడానికి ప్రాజెక్ట్ గ్రాంట్లు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక లోటుపాట్లను పరిష్కరించి, సృజనాత్మక భాగస్వామ్యానికి కొత్త అవకాశాలను సృష్టించే కళాకారులు, వ్యక్తులు మరియు సమాజాల నేతృత్వంలోని వినూత్న ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం మా లక్ష్యం.

దరఖాస్తుదారులు మూడు నిధుల స్థాయిలలో ఒకదానికి దరఖాస్తు చేసుకోవచ్చు: $3,000, $5,000 లేదా $7,000. ప్రాజెక్టులు 2027లో Bellevue, WA లో నిర్వహించబడాలి.

## అదనపు గ్రాంట్ అవకాశం

ప్రాజెక్ట్ గ్రాంట్‌కు దరఖాస్తు చేస్తున్నప్పుడు, దరఖాస్తుదారులు **BelRed Arts District బోనస్ పేరుతో అదనంగా $1,000 కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు**. ఈ గ్రాంట్ మీ కార్యక్రమాన్ని BelRed Arts District కు తీసుకురావడం మరియు ఆ ప్రాంతాన్ని చైతన్యవంతం చేసే కార్యక్రమాల్లో పాల్గొనేలా వ్యక్తులను ప్రోత్సహించడం, ప్రేరేపించడం కోసం ఉద్దేశించబడింది

**గడువు**

**దరఖాసు సమర్పణ గడువు:**

**అక్టోబర్ 10, 2026**

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయండ

అన్ని దరఖాస్తుల సమర్పణలు Submittable ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడతాయి: **bellevuearts.submittable.com/submit**

గ్రాంట్ల గురించి మరింత సమాచారం కోసం, నగరంలోని Arts Grants వెబ్‌పేజీని సందర్శించండి. **BellevueWA.gov/artsgrants**

## కార్యక్రమం సంప్రదింపు వివరాలు

ఈ కార్యక్రమాన్ని City of Bellevue Arts & Culture Program (సిటీ ఆఫ్ బెల్‌వ్యూ ఆర్ట్స్ & కల్చర్ ప్రోగ్రామ్) నిర్వహిస్తోంది. దయచేసి అన్ని ప్రశ్నలను వీరికి పంపండి:

**Manette Stamm, ఆర్ట్స్ ప్రోగ్రామ్ విశ్లేషకురాలు**
(425) 452-4064 లేదా **mstamm@bellevuewa.gov**

# కార్యక్రమం సంప్రదింపు వివరాల

ప్రాజెక్ట్ గ్రాంట్లు సాంస్కృతిక లోటుపాట్లను పూరించే సామర్థ్యంతో పాటు, Bellevue నివాసితులు మరియు సందర్శకులను కొత్త, ఉత్తేజకరమైన మార్గాల్లో ప్రేరేపించే కళలు, సాంస్కృతికం మరియు వారసత్వ ప్రాజెక్టులకు నిధులు అందిస్తాయి.

## గ్రాంట్ అభ్యర్థన

అర్హత కలిగిన దరఖాస్తుదారులు మూడు నిధుల స్థాయిలలో ఏదో ఒకదానిని అభ్యర్థించవచ్చు. నిధులు ఒక సంవత్సరానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి మరియు వాటిని తదుపరి సంవత్సరానికి బదిలీ చేయలేరు. ప్రతి సంవత్సరం నిధుల లభ్యత మరియు దరఖాస్తుదారుల సంఖ్యను బట్టి, అన్ని దరఖాస్తులకు నిధులు మంజూరు కాకపోవచ్చు. దరఖాస్తుదారులు తాము అభ్యర్థించిన మొత్తానికే నిధులు మంజూరవుతాయని లేదా అసలు మంజూరు కాకపోవచ్చని భావించాలి. ముఖ్యంగా ప్రాజెక్ట్ బడ్జెట్ ఈ గ్రాంట్ ద్వారా లభించే నిధులను మించినప్పుడు, దరఖాస్తుదారులు తమ ప్రతిపాదిత ప్రాజెక్ట్ కోసం వివిధ నిధుల వనరులను అన్వేషించాలని ప్రోత్సహించబడుతున్నారు.

దరఖాస్తుదారులు ఈ మూడు నిధుల స్థాయిలలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు:

- $3,000
- $5,000
- $7,000

దయచేసి గమనించండి, **ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాతే చెల్లింపు చేయబడుతుంది**. పరిస్థితులు మరియు నగర విధానాన్ని బట్టి, పని ప్రారంభమైన తర్వాత గ్రాంట్ మొత్తంలో సగం వరకు పొందేందుకు మినహాయింపులు ఇవ్వవచ్చు.

## ప్రభుత్వ నిధులకు ప్రజా ప్రయోజనం తప్పనిసరి

ప్రభుత్వ నిధులు పొందే వ్యక్తులు లేదా సంస్థలు తప్పనిసరిగా ప్రజా ప్రయోజనాలను అందించాలని Washington చట్టం నిర్దేశిస్తుంది. ప్రజా ప్రయోజనాలకు కొన్ని ఉదాహరణలు:

- ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదర్శనలు, ఎగ్జిబిషన్‌లు, వర్క్‌షాప్‌లు, స్క్రీనింగ్‌లు లేదా పఠన కార్యక్రమాలకు ఉచిత లేదా రాయితీ ధర టిక్కెట్లను అందించడం.
- తగిన ప్రాతినిధ్యం లేని వర్గాలకు కళలు మరియు సంస్కృతికి ప్రాప్యతను విస్తరించే సహాయక సేవలను అందించడం.
- సాహిత్య ప్రచురణలు మరియు ఆడియో లేదా వీడియో రికార్డింగ్‌లతో సహా, ఎలక్ట్రానిక్ రూపంలో ఉచితంగా అందుబాటులో ఉండే సమాచారాన్ని అందించడం.

# అదనపు గ్రాంట్ అవకాశం

## BelRed Arts District

దరఖాస్తుదారులు అదనంగా BelRed Arts District బోనస్ గ్రాంట్‌కు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ గ్రాంట్ BelRed Arts District అభివృద్ధిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. Bellevue లోని BelRed Neighborhood లో నిర్వహించబడే ప్రాజెక్టులను ప్రతిపాదించి, తమ దరఖాస్తులో నిర్దిష్ట అదనపు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన అర్హులైన దరఖాస్తుదారులకు $1,000 స్థిర మొత్తంలోని గ్రాంట్ మంజూరు చేయబడుతుంది. మీ ప్రాజెక్ట్ BelRed Arts District గురించి అవగాహనను విజయవంతంగా పెంచినా లేదా ఆ ప్రాంతంలోని ఒక స్థలాన్ని చైతన్యవంతం చేసినా, మీరు మళ్లీ దరఖాస్తు చేయాలనుకుంటే, Allocations Committee భవిష్యత్ సంవత్సరాల్లో ఆ ప్రాజెక్ట్‌కు మళ్లీ నిధులు మంజూరు చేయడాన్ని పరిగణించవచ్చు.

BelRed Arts District గురించి మరింత తెలుసుకోవడానికి, దయచేసి క్రింది వెబ్‌సైట్‌ను సందర్శించండి. మీకు ఏవైనా ప్రశ్నలు ఉన్నా లేదా మీ ఆలోచనలను మా సిబ్బందితో చర్చించాలనుకున్నా, దయచేసి సంకోచించకుండా మమ్మల్ని సంప్రదించండి. **BellevueWA.gov/belred-arts-district**

# దరఖాస్తుదారుల అర్హత

## ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

- ప్రధాన ప్రాజెక్ట్ నాయకులుగా ఉన్న వ్యక్తులు, బృందాలు, వ్యాపార సంస్థలు లేదా సంస్థలు.
- వ్యక్తుల వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి మరియు Social Security Number (సోషల్ సెక్యూరిటీ నంబర్), Tax ID (పన్ను గుర్తింపు సంఖ్య) లేదా EIN (Employer Identification Number - ఎంప్లాయర్ ఐడెంటిఫికేషన్ నంబర్) కలిగి ఉండాలి.
- గత సంవత్సరాల్లో Project Grants పొందిన దరఖాస్తుదారులు అదే లేదా వేర్వేరు ప్రాజెక్టులతో ఈ కార్యక్రమానికి మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు.
- Community Programming Fund (కమ్యూనిటీ ప్రోగ్రామింగ్ ఫండ్) మరియు Cross-Cultural Grants (క్రాస్-కల్చరల్ గ్రాంట్లు) సహా ఇతర నగర కార్యక్రమాల ద్వారా నిధులు పొందుతున్న దరఖాస్తుదారులు, అదనపు అభ్యర్థనలు గతంలో నిధులు పొందిన ప్రాజెక్టుల నుండి వేరుగా ఉన్నాయని లేదా ప్రణాళికాబద్ధమైన ప్రాజెక్టులకు గణనీయమైన విస్తరణ అని నిరూపించాలి.

## ఎవరు దరఖాస్తు చేయకూడదు?

- Eastside Arts Partnership (EAP) (ఈస్ట్‌సైడ్ ఆర్ట్స్ పార్ట్‌నర్‌షిప్) గ్రాంట్లకు దరఖాస్తు చేస్తున్న లేదా ఇప్పటికే పొందుతున్న సంస్థలు.
- నగర నిధులను మతపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించే చర్చిలు, పాఠశాలలు మరియు/లేదా మతపరమైన సంస్థలు.
- వయస్సు, జాతి, లింగం, లింగ గుర్తింపు లేదా లింగ వ్యక్తీకరణ, లైంగిక అభిరుచి, వైకల్యం లేదా జాతీయ మూలం ఆధారంగా వివక్ష చూపే సంస్థలు.
- ప్రస్తుతం నగరంతో న్యాయపరమైన వివాదంలో ఉన్న సంస్థలు.
- రాజకీయ ప్రచారాలు లేదా రాజకీయ పార్టీలు.
- నగర ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే కార్మిక సంఘాలు.

# ప్రాజెక్ట్ అర్హత

## మద్దతు పొందే ప్రాజెక్టులు

- కళలు, సాంస్కృతికం లేదా వారసత్వానికి సంబంధించిన అంశాన్ని కలిగి ఉన్న ప్రాజెక్టులు.
- ఉదాహరణలకు వర్క్‌షాప్‌లు, ఉపన్యాసాలు, సినిమా ప్రదర్శనలు, ఉత్సవాలు, కళా ప్రదర్శనలు, గ్యాలరీ ప్రదర్శనలు, సంగీత కచేరీలు మరియు ప్రదర్శనలు ఉన్నాయి.
- ప్రాజెక్టులు ప్రజలకు అందుబాటులో ఉండాలి, Bellevue లో నిర్వహించబడాలి మరియు కనీసం ఒక కళాకారుడు లేదా సాంస్కృతిక రంగ నిపుణుడు పాల్గొనాలి.

## మద్దతు లభించని ప్రాజెక్టులు

- అభ్యర్థులు మరియు విధానాలకు మద్దతుతో సహా రాజకీయ కార్యక్రమాలు.
- మతపరమైన ఉద్దేశాలను ప్రోత్సహించే మతపరమైన, చర్చి, మత విశ్వాసానికి సంబంధించిన లేదా మత శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు.
- గాలా కార్యక్రమాలతో సహా నిధుల సేకరణ కార్యక్రమాలు.
- మద్యం, ధార్మిక విరాళాలు మరియు వ్యక్తిగత వస్తువులు వంటి, City of Bellevue వ్యయ విధానాల ప్రకారం చెల్లింపుకు అనుమతించని అంశాలు.

# దరఖాస్తు ప్రక్రియ

మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హత మరియు మూల్యాంకన ప్రమాణాలకు అనుగుణంగా దరఖాస్తులను పోటీ ప్రాతిపదికన సమీక్షిస్తారు. గడువు తేదీ తర్వాత సమర్పించిన అసంపూర్ణ దరఖాస్తులను సమీక్షించకపోవచ్చు.

## దరఖాస్తు చేసే విధానం మరియు ఏమి ఆశించాలి

1. మీకు లేదా మీ సంస్థకు ఇప్పటికే Submittable ఖాతా లేకపోతే, ఒక ఖాతాను సృష్టించండి*. ఒకే దరఖాస్తుపై కలిసి పనిచేయడానికి ప్రధాన దరఖాస్తుదారు అనేక ఖాతాలను ఆహ్వానించవచ్చు.
2. **అర్హత ఫారం ను** పూర్తి చేయండి. మీరు అర్హులైతే, దరఖాస్తు దశకు కొనసాగుతారు.
3. మీ దరఖాస్తుకు జత చేయడానికి ఈ క్రింది పత్రాలను సిద్ధం చేసుకోండి:
    - **రెండు పని నమూనాలు.** ఇందులో గత ప్రాజెక్టులకు సంబంధించిన చిత్రాలు లేదా బ్రోచర్‌లు ఉండవచ్చు.
    - **అంచనా ప్రాజెక్ట్ బడ్జెట్.**
4. గడువు తేదీలోపు **మీ దరఖాస్తును ఆన్‌లైన్‌లో పూర్తి చేయండి.** ఆలస్యంగా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడవు.
5. Allocations Committee సమీక్ష మరియు Bellevue Arts Commission అలాగే City Council ఆమోదం అనంతరం గ్రాంట్ ఫలితాలు ప్రకటించబడతాయి.
6. **గడువు తేదీలోపు గ్రాంట్‌ను ఆమోదించి,** దానికి సంబంధించిన నిబంధనలకు అంగీకరించాలి.
7. ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, దరఖాస్తుదారులు**Post-Grant Report** సమర్పించడం ద్వారా నిధులను పొందవచ్చు. Bellevue City Council మద్దతు ఇవ్వడానికి అంగీకరించిన మీ ప్రాజెక్ట్‌ను మీరు పూర్తి చేశారని నిర్ధారించడానికి ఇది అవసరం. నివేదికను సమర్పించిన సుమారు ఒక నెల తర్వాత దరఖాస్తుదారులు చెల్లింపును ఆశించవచ్చు. అన్ని నివేదికలు మీ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత లేదా నివేదిక సమర్పణ గడువు తేదీలోపు సమర్పించాలి.

మీ వద్ద కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం లేకపోతే, దయచేసి కార్యక్రమ నిర్వాహకుడిని సంప్రదించండి.

# దరఖాస్తు కాలక్రమం

| | |
|---|---|
| **అక్టోబర్ 10, 2026** | **దరఖాస్తులు రాత్రి 11:59 గంటలలోపు సమర్పించాలి.** |
| అక్టోబర్ | కేటాయింపుల కమిటీ సమీక్ష |
| నవంబర్ | ఆర్ట్స్ కమిషన్ సమీక్ష |
| నవంబర్/డిసెంబర్ | సిటీ కౌన్సిల్ సమీక్ష |
| డిసెంబర్ | గ్రాంట్ ఫలితాల ప్రకటన |
| **జనవరి 10, 2027** | **గ్రాంట్ ఆమోదానికి గడువు రాత్రి 11:59 గంటలు.** |
| **నవంబర్ 30** | **Post-Grant Report సమర్పణకు గడువు రాత్రి 11:59 గంటలు.** |

ఈ కాలక్రమాన్ని మార్చుకునే హక్కు నగరానికి ఉంది.

# మూల్యాంకన ప్రమాణాలు

నిధుల మొత్తాలను Allocations Committee సిఫార్సుల ఆధారంగా నిర్ణయిస్తారు. వాటిని Arts Commission ఆమోదించి, అనంతరం City Council తుది ఆమోదం అందిస్తుంది. కార్యక్రమం యొక్క సమగ్ర లక్ష్యం మరియు అర్హత కలిగిన సంస్థలకు నిర్దేశించిన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని, దరఖాస్తులను పోటీ ప్రాతిపదికన సమీక్షిస్తారు.

## కళాత్మక నవీనత

- సమాజంలోని సాంస్కృతిక అవసరాలను తీర్చడానికి ప్రతిపాదించిన కళలు, సాంస్కృతికం లేదా వారసత్వ ప్రాజెక్ట్ యొక్క నాణ్యత మరియు సామర్థ్యం.
- ముఖ్యంగా సేవలు తక్కువగా అందుతున్న వ్యక్తులు మరియు సమాజాలతో పాటు, Bellevue లోని విభిన్న నేపథ్యాల నివాసితులు మరియు సందర్శకులలో సృజనాత్మక మరియు పౌర భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి వినూత్న విధానం.
- Bellevue నివాసితులు మరియు సందర్శకులకు సాధారణంగా అందుబాటులో లేని కళలు, సాంస్కృతికం లేదా వారసత్వ కార్యక్రమాలు మరియు అవకాశాల్లో ఉన్న లోటును పూరించడం. కళాత్మక నైపుణ్యాన్ని మరియు కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడం.

## ప్రజలకు ప్రాప్యత మరియు ప్రజా ప్రయోజనం

- Bellevue నివాసితులు మరియు సందర్శకులకు అందించే ప్రజా ప్రయోజనాల నాణ్యత మరియు విస్తృతి.
- Bellevue లో నిర్వహించబడే ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆకర్షణీయమైన, ఆచరణ సాధ్యమైన ప్రజా కార్యక్రమాలు స్పష్టంగా వివరించబడాలి.

## ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యత

- ప్రాజెక్ట్ పరిధి మరియు స్థాయిని విజయవంతంగా అమలు చేయడానికి ప్రాజెక్ట్ నాయకులకు ఉన్న నిరూపిత అనుభవం.
- స్పష్టంగా నిర్వచించిన లక్ష్యాలు మరియు మూల్యాంకన ప్రక్రియలతో కూడిన సమగ్ర ప్రణాళికకు సంబంధించిన ఆధారాలు.
- వాస్తవిక బడ్జెట్ మరియు కాలక్రమం.

# గ్రాంట్ అవసరాలు

నిధులు పొందే సంస్థలు దిగువ పేర్కొన్న అవసరాలను తప్పనిసరిగా పాటించాలి.

## గుర్తింపు

City of Bellevue నుండి నిధులు పొందే సంస్థలు, కనీసం ముద్రిత కార్యక్రమాలు, ప్రజలకు కనిపించే బోర్డులు మరియు నిధులు అందించిన కార్యకలాపాలకు సంబంధించిన డిజిటల్ మాధ్యమాలలో ఈ మద్దతును తప్పనిసరిగా గుర్తించాలి. ఈ గుర్తింపు నిధుల స్థాయిని కొనసాగించడానికి మరియు పెంచడానికి సహాయపడటంతో పాటు, తమ పన్నుల ద్వారా కళలకు ఎలా మద్దతు లభిస్తుందో Bellevue నివాసితులకు తెలియజేస్తుంది

## పని పరిధి

ఈ దరఖాస్తు నిధులు ఎలా ఉపయోగించబడతాయో వివరించే పని పరిధిగా పనిచేస్తుందని గ్రాంట్ గ్రహీతలు అంగీకరిస్తారు.

## స్థల సందర్శన సమీక్షలు

స్థల సందర్శన సమీక్ష మరియు సంస్థాగత మూల్యాంకనం నిర్వహించడానికి Arts Commission ఒక కార్యక్రమానికి టిక్కెట్లను అభ్యర్థించవచ్చు.

## ప్రజా ప్రయోజనం

Washington రాష్ట్ర ప్రజా నిధుల మంజూరు నిబంధనను నెరవేర్చడానికి, ప్రతి సంవత్సరం కనీసం ఒక కార్యక్రమం, ఈవెంట్ లేదా సేవ ప్రజలకు (ప్రత్యక్షంగా లేదా వర్చువల్‌గా) అందుబాటులో ఉండాలని గ్రాంట్ గ్రహీతలు అర్థం చేసుకుంటారు. ప్రజా ప్రయోజనాల గురించి మరిన్ని వివరాల కోసం మునుపటి పేజీలను చూడండి.

## తుది నివేదిక

నిధులు పొందడానికి సంవత్సరం ముగింపు సమయంలో తుది నివేదికను సమర్పించడం అవసరం నివేదిక ఫారం Submittable లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుంది.

City of Bellevue ఈ నిధుల కార్యక్రమానికి 4Culture మరియు King County Hotel Lodging Tax అందించిన మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

CDD-26-82283-TE

ప్రత్యామ్నాయ ఫార్మాట్లు, వ్యాఖ్యాతలు లేదా సహేతుకమైన సవరణ అభ్యర్థనల కోసం దయచేసి కనీసం 48 గంటల ముందుగా ఫోన్ చేయండి 425-452-4064 (వాయిస్) లేదా mstamm@bellevuewa.govకు ఇమెయిల్ చేయండి. సవరణలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం, ADATitleVI@bellevuewa.govలో సిటీ ఆఫ్ Bellevue ADA, టైటిల్ VI మరియు సమాన అవకాశం అధికారిని సంప్రదించండి.